తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి    వికారాబాద్
ఆదివారం
10 ఆగస్టు 2025 | పేజీలు : 08



హయత్‌నగర్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి నివాసంలో రాఖి కట్టి, శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా మహిళ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి.



రాఖీ పండుగ సందర్భంగా ఎల్‌బినగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి రాఖీ కడుతున్న చెల్లెమ్మా సింగిరెడ్డి మల్లేశ్వర్ రెడ్డి.



హైదరాబాద్ : అన్నా చెల్లెల అనురాగ బంధానికి అక్క తమ్ముళ్ల ఆప్యాయతలకు ప్రతీక రక్షాబంధన్. రాఖీ పండుగ సందర్భంగా ఈరోజుటి కుటుంబీకుల తీపి క్షణాలు, గడిచిన మధురమైన చిన్ననాటి రోజుల సుఖ సంతోషాలను నెమరు వేసుకున్న, సోదరా సోదరీమణుల కలియకలు. పటాన్‌చెరుకు చెందిన చిట్ల కుందన్, కార్తిక్ ముదిరాజ్ (హైదరాబాద్ యువ పెన్సిల్ చిత్రకారులు) మాట్లాడుతూ, శ్రావణ పూర్ణిమ నాడు రాఖీ పండుగ జరుపుకునే ఆచారం వైదిక కాలం నుంచీ ఉంది. రాఖీ పండుగ రోజున అక్కలు, చెల్లెలు తమ అన్నదమ్ములకు రాఖీని కట్టి వారి మీద ఉన్న ప్రేమను ఆప్యాయతలను చూపుతారు. భారతీయ గొప్పతనము, సంకృతి సంప్రదాయాలకు ప్రతీక జరుపుకునే పండుగలు, ఉత్సవాలు ఘనంగా కుటుంబీకులు కలిసి మెలిసి జరుపుకోవాలని ప్రజలను కోరారు. నగసాని జగ్దిష్ ముదిరాజ్ కి అక్క చెల్లెలు – సుజాత, సరిత, బాగ్యశ్రీ, సునీత, రేఖ మరియు చిట్ల కుందన్, కార్తిక్ ముదిరాజ్ (హైదరాబాద్ యువ పెన్సిల్ చిత్రకారులు) వారి అక్కలు, చెల్లెలు– సంధ్య, సౌందర్య ఆరుగురు చెల్లెలు రాఖీ కట్టి ఒకరికి.. ఒకరు.. మిఠాయిలు పంచుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు..



# అను బంధం.. రాగం!

## నేను నీకు రక్ష.. నువ్వు నాకు రక్ష
## మనిద్దరం దేశానికీ ధర్మానికీ రక్ష

### సోదరీసోదరుల రాఖీ పండుగ సంబురం

బొంరాస్ పేట, దుద్యాల మండలాల్లో శనివారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి.అక్క తమ్ముడు అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా ప్రతి ఏటా జరుపుకునే రాఖీ పండుగ పలువురు సోదర సోదరీమణులను ఒకే చోట కలిపింది. అన్నాతమ్ములకు మిఠాయిలు తినిపించి రాఖీలు కట్టిన సోదరీమణులకు తోచినంతలో సోదరులు కానుకలు అందజేశారు.మండలంలోని ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన ఈడ్గి పెద్ద సత్తయ్య గౌడ్ ఇద్దరు కుమారులకు నలుగురు కుమార్తెలు వారికి సోదరులపై ఉన్న ప్రేమను ప్రతిబింబించేలా రాఖీకి మధ్యలో వారి ఫోటో ఫ్రేమ్ తో స్పెషల్ గా తయారు చేయించి కట్టారు.మండల కేంద్రానికి చెందిన నీరటి నర్సమ్మకు నలుగురు కుమారులు ఉండగా వారికి ఏడుగురు కుమార్తెలు,ఆరుగురు కుమారులు ఉన్నారు.మొత్తం ఉమ్మడి కుటుంబం అంతా కలిసి రక్షాబంధన్ వేడుకలు జరుపుకోవడంతో కోలాహలం నెలకొంది.మొత్తం 28 మంది కలిసి ఇప్పటికీ ఉమ్మడి కుటుంబంలోనే జీవనం కొనసాగిస్తూ ప్రతిఏటా పండగలకు ఒకేచోట చేరి కష్టసుఖాలను పంచుకొని ఆనందంగా గడుపుతామన్నారు.





గండిపేట మండలం ఖానాపూర్ మాజీ సర్పంచ్ రామేశ్వరం నరసింహకు తన సోదరి రాఖీ కట్టారు.



కుత్బుల్లాపూర్ మహిళలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని తన నివాసంలో కలిసి రాఖీ కట్టారు.



# రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలి

- ఈనెల 13 వరకు దరఖాస్తుకు అవకాశం
- 18 నుండి 59 సంవత్సరాల వారు అర్హులు
- రైతు స్వయంగా వచ్చి దరఖాస్తు అందజేయాలి
- మండల వ్యవసాయ అధికారి పోలప్ప, శ్రీకాంత్



**మర్పల్లి/బొంరాస్‌పేట, ఆగస్టు 9 (జనంసాక్షి):** జూన్ 5, 2025 నాటికి నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతుభీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారులు శ్రీకాంత్, పోలప్ప తెలిపారు. 8వ పాలసీ 14 ఆగస్టు 2025 నుండి ప్రారంభమవుతుంది. రైతులు ఈ నెల 13 లోగా దరఖాస్తులను స్వయంగా తమ గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులకు (ఏఈఓ) అందజేయాలన్నారు. 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్య జన్మించిన 18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు నూతన పట్టాదారు పాస్‌పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్‌లను జతచేయాలన్నారు. గతంలో రైతుభీమా దరఖాస్తు చేసుకున్న రైతులు మార్పులు, చేర్పుల కోసం ఈ నెల 12 వరకు అవకాశం ఉందని తెలిపారు. సోమవారం నుండి బుధవారం వరకు రైతు వేదికల్లో దరఖాస్తులు స్వీకరిస్తారని, మండల పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సోదర, సోదరీమణుల మధ్య అనుబంధానికి ప్రతిక రాఖీపండగ

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్యా విట్టల్ నాయక్.

**తాండూరు అగస్టు 9(జనంసాక్షి) :** సోదర, సోదరీమణుల మధ్య అనుబంధానికి ప్రతిక రాఖీపండగ అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్యా విట్టల్ నాయక్ అన్నారు.శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్యా విట్టల్ నాయక్ సోదరి రుక్కీబాయి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్యా విట్టల్ నాయక్ మాట్లాడుతూ కలిసిమెలిసి పెరిగినా అల్లరి చేస్తూ గడిపినా కష్టాల్లో తోడుగా నిలిచినా సోదర సోదరీమణుల ప్రేమ ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుంద న్నారు.రక్షా బంధన్' తోబుట్టువులకు పవిత్రమైన పండుగ. ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తు. రాఖీ పండుగ అన్నారు.



సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుందన్నారు. రాఖీ అంటే రక్షణ అని అర్థం. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా, రక్షణగా ఉండాలని ఆకాంక్షిస్తారు. ఈ కార్యక్రమంలో ఆయన బార్య వర్త్య కీష్టమ్మ,కుటుంబ సభ్యులు ఉన్నారు.

### గురునానక్ ఇన్స్టిట్యూషన్స్‌లో

# ఘనంగా 21వ గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు





**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 9(జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం సమీపం లోని గురు నానక్ విద్యాసంస్థలో శనివారం 21 వ గ్రాడ్యుయేషన్ మరియు ప్లేసెమెంట్ డేను , పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. గురు నానక్ విద్యాసంస్థలైన జి.ఎన్.ఐ.టి.సి మరియు జి.ఎన్.ఐ.టి నుండి సుమారు 1970 మంది పట్టభద్రులైన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ ను, డిగ్రీ పట్టాలను బహుకరించడం జరిగింది. బాచిలర్ డిగ్రీ మరియు మాస్టర్స్ డిగ్రీ కోర్స్ లకు గాను ప్రధమ మరియు ద్వితీయ స్థానాలు పొందిన గ్రాడ్యుయేట్లకు 54 గోల్డ్ సిల్వర్ మెడల్స్ ను బహుకరించారు.సుమారు 205 కు పైగా బహుళ జాతి కంపెనీలలో ఆన్ అండ్ ఆఫ్ క్యాంపస్ సెలెక్షన్స్ ద్వారా ఉద్యోగాలు పొందిన సుమారు 1679 మంది విద్యార్థులకు గురు నానక్ విద్యాసంస్థల యాజమాన్యం ఉద్యోగ నియామక పత్రాలను, ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ప్లేసెమెంట్ విభాగ అధికారులు వివిధ సంస్థలలో ఉద్యోగాలు పొందిన విద్యార్థుల జాబితా విడుదల చేస్తూ వారిని ఎంపిక చేసిన సంస్థలైన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ , మెకానికల్ ఇంజనీరింగ్ నుండి 153 మంది విద్యార్థులను దూత్ ట్రాన్స్మిషన్ సంస్థ వారు, ఏ.ఎస్.సి ఇంటర్నేషనల్ 60, శక్తి ఆటో కంపోనెంట్స్ 80, రియల్ పేజ్ 35, ము-సిగ్మా 22, యూఎస్‌టి గ్లోబల్ 39, ఫ్రాంటియర్ ఎనర్జిస్ -31, ఇన్ఫోసిస్ 31, ఎల్‌టిఐ మైండ్ ట్రీ 50, మెడ్ ప్లస్ 27, ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ 35, హెచ్‌సిఎల్ 27, సిటి ఎస్-55, ఎన్‌టిటి డేటా-15, రాయల్ ఎన్ఫీల్డ్ 13, ఎస్‌పి గ్లోబల్ 15, మొడాక్ అనలిటిక్స్ 14 కంపెనీల వివరాలు తెలియచేసారు. ఏం-సిగ్మా ద్వారా ప్యాకేజీ 30 లక్షలు, వివనోవేషన్ ద్వారా 20 లక్షలు, మరియు రియల్‌పేజ్ ద్వారా 10 లక్షల ప్యాకేజీలు ఇంజనీరింగ్ విద్యార్థులకు, ఎంబిఏలో మిలికల్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా 6.6 లక్షల ప్యాకేజీ, ఫార్మసీలో డాబర్ ద్వారా 5 లక్షల ప్యాకేజీ, 4.5 లక్షల ప్యాకేజీ హెడ్ డిఎఫ్‌సి లైఫ్ , డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ ద్వారా అత్యధిక ప్యాకేజీలలో విద్యార్థులు చేరినట్టు తెలిపారు. ఇదే సదంర్భంలో విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణల దిశగా వారి నైపుణ్యాలను పెంపొందించడానికి హనీవెల్, జిరో ల్యాబ్స్, శాప్, పెగా సిస్టమ్స్, గరుడ ఏరోస్పేస్, హెచ్‌సిఎల్‌టెక్, విప్రో, కాగ్నిజెంట్, ఆల్టెయిర్, ఎడ్యుస్కిల్స్ లతో గురు నానక్ విద్యా సంస్థలు ఒప్పందాలు (ఏంఓయూ) లు కుదుర్చుకున్నాయి. గురునానక్ సంస్థల వైస్-ఛైర్మెన్ గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ ముఖ్య అతిధిగా ఈ కార్యక్రమానికి విచ్చేసి స్వర్గస్తులైన గురు నానక్ విద్యా సంస్థల వ్యవస్థాపక చైర్మన్ సర్దార్ తవీందర్ సింగ్ కోహ్లీ జ్ఞాపకార్థం ప్రతి డిపార్ట్మెంట్ నుండి మెరిట్ సాధించిన మొదటి ఇద్దరు విద్యార్థులకు గోల్డ్ , సిల్వర్ మెడల్స్‌ను బహుకరించిన తరువాత విద్యార్థులను వారి తల్లి తండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులను అభినందిస్తూ , వారి విజయ వంతమైన , సంతృప్తికరమైన భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. గురునానక్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మరియు గురునానక్ విశ్వవి ద్యాలయ ఉపకులపతి డాక్టర్ హెచ్.ఎస్. సైని గ్రాడ్యుయేట్లను అభినందిస్తూ ఈ స్నాతకోత్సవం గొప్ప గర్వకారణమని, వృత్తి జీవితంలో ఒక ఉత్తేజకరమైన నూతన ప్రయాణానికి నాంది అని వ్యాఖ్యానించారు. అర్హత కలిగిన విద్యార్థుల్లో ఎక్కువ మంది ఇప్పటికే ప్రఖ్యాత బహుళజాతి కంపెనీలలో నియామకాలు పొందారని, ఇది తమ విద్యా సంస్థలు అందించే విద్యా నైపుణ్యం, కెరీర్ సంసిద్ధతను ప్రతి బింబి స్తుందని ఆయన తెలియచేసారు. ప్రముఖ కార్పొరేట్ సంస్థలైన న్యూ మార్క్ , కాంటర్ ఫిట్జ్‌గెరాల్డ్‌లో కంట్రీ హెడ్ , ఎగ్జిక్యూటివ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నెడ్ మోడీ , హైద్రాబాద్ మెట్రో రైల్ ను నిర్వహి స్తున్న కియోలిస్ హైదరాబాద్, చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ డాక్టర్ రీనా దాస్ కార్యక్రమానికి హాజరై “టెక్నాలజీ మాత్రమే మార్పును తీసుకురాలేదని యువ గ్రాడ్యుయేట్ల సృజనాత్మకతే మార్పును తీసుకు వస్తుందని అని అభిప్రాయాలను వ్యక్తపరిచారు. నైపుణ్యాభివృద్ధి అనేది కెరీర్‌లను మెరుగైన రీతిలో తీర్చిదిద్దే నిరంతర ప్రక్రియ కాబట్టి, విద్యా ర్థులు తమ నైపుణ్యాలను నిరంతరం పెంచుకోవాలని మె రుగుపరు చుకోవాలని వారు సూచించారు. డైరెక్టర్ డాక్టర్ ఎస్. శ్రీనా ధ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, ప్రిన్సిపాల్ , డాక్టర్ కొడు గంటి వెంకటరావు, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ రిషి సయాల్, అసోసి యేట్ డైరెక్టర్, డాక్టర్ హరూన్ రషీద్, డైరెక్టర్ ఆర్‌డి, డాక్టర్ ఎస్ వి రంగ నాయకులు, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్మ బికేదార్నాథ్, డాక్టర్‌బి సంతోష్ కుమార్ ఇతర విభాగ అధిపతులు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరభావం ప్రతిఫలనం



**అబ్దుల్లాపూర్మెట్, ఆగష్టు 9 (జనంసాక్షి):** అబ్దుల్లాపూర్పెట్ మండలంలోని పలు గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఆనందంగా జరిగాయి. సోదర, సోదరీమణుల బంధాన్ని ప్రతిబింబించే ఈ పర్వదినం సందర్భంగా చిన్నారులు తమ అన్నల చేతికీ రాఖీలు కట్టి మిఠాయిలు పెట్టి ఆశీర్వా దాలు తీసుకున్నారు. గ్రామాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కౌన్సిలర్



**అబ్దుల్లాపూర్మెట్, ఆగష్టు 9 (జనంసాక్షి):** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ ఒకటో వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సమేతంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా స్థానిక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాఖీ కట్టి సోద ర-సోదరీమణుల అనుబంధాన్ని ప్రతిబింబిస్తూ పండగ ఉత్సాహంగా జరుపు కున్నారు.ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, రాఖీ పౌర్ణమి సోదర-సోదరీమణుల మమతా బంధాన్ని మరింత బలపరిచే పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

### అక్క తమ్ముండ్ల

## ఆప్యాయత రాఖి



**షాబాద్, ఆగష్టు 09(జనంసాక్షి):** అనురాగం, అనుబంధం, ఆప్యాయత సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం. ఎల్లలు లేని ప్రేమకు వెలకట్టలేని విలువలకు ఇది ఒక చిహ్నం, కలిసిమెలిసి పెరిగి, అల్లరి చేస్తూ గడిపిన కష్టాల్లో తోడుగా నిలుస్తానని తెలుపుతూ రాఖీ పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలో అక్కతో రాఖి కట్టించుకుంటున్న తమ్ముడు.

## ఘనంగా ఎట్టి లక్ష్మయ్య జన్మదిన వేడుకలు

- ఆశీర్వదించిన ఎమ్మెల్యే రంగారెడ్డి



**యాచారం ఆగష్టు 09(జనంసాక్షి):** యాచారం ఆంధ్రప్రభ రిపోర్టర్, సీనియర్ జర్నలిస్టు, మాజీ వార్డు సభ్యులు, ఏట్టి లక్ష్మయ్య జన్మదిన వేడుకల సందర్భంగా, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ కార్యాలయంలో ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో, మొండి గౌరెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రంగారెడ్డి. మాజీ వార్డు నెంబర్ లక్ష్మయ్యను. శాలువాతో సన్మానించి, కేకు కట్ చేసి, తినిపించి ఆశీర్వదించారు. మొండి గౌరెల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఆ గ్రామ అభివృద్ధికి అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్ల పనులకు 30 లక్షలు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి, వార్డు సభ్యులు గెలుపు దిశగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సమీక్ష చేశారు. ఎట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ... నా జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే సమక్షంలో జరుపుకోవడం .ఆయన ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రంగారెడ్డి చెప్పిన సూచనలు మేరకు. యాచారం మండల పార్టీ అధ్యక్షులు. మసక నరసింహ. మరి ఇతర సీనియర్ నాయకుల. ఆ దేశాల అనుసారం. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గుర్రం రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడెల్లి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు ముత్యాల రెడ్డి, సంఘం. ఎట్టి యాదయ్య, గుర్రం రఘుమా రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



**కొడంగల్ ,ఆగష్టు 09 (జనంసాక్షి):** కొడంగల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 65వ జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు కొడంగల్ పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఎం. కృష్ణంరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడంగల్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి యువజన కాంగ్రెస్ పాత్ర వేల కట్టలేనిదని చాలామంది కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి నాయకులు ఒకప్పుడు యువజన కాంగ్రెస్ నాయకత్వం నుండి వచ్చిన వారే కష్టపడి పని చేసిన వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని గుర్తు చేయడం జరిగింది.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నయీమ్ ,బీసీ సంఘం తాలూక నాయకుడు భీంరాజు, తాలూకా ఉపాధ్యక్షులు జూనియర్ కృష్ణంరాజు ,సోషల్ మీడియా ఇంచార్జ్ సోన్దే మైపాల్, అశ్వక్ ,యూసుఫ్ ,యువజన కాంగ్రెస్ మండలఅధ్యక్షులు విజయ్‌కుమార్, పాల్గొన్నారు.

## ఘనంగా తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు



**కొడంగల్ ఆగష్టు 08 (జనంసాక్షి):** కొడం గల్ నియోజకవర్గం కొడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ ఆధ్వర్యంలో అన్నఅంటే నేను ఉన్న అని పద వుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొడంగల్ ముద్దుబిడ్డ కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు కొడంగల్ పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. కేక్ కట్ చేసి ఒకరికొకరు సీట్లు పంచుకుంటూ తిరుపతిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదిన శుభాకాంక్షలు మరెన్నో జరుపుకోవాలని ఆకాం క్షించారు.ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ యూసుఫ్, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు, టౌన్ ప్రెసిడెంట్ నయుం, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, కొడంగల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి ,కొడంగల్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ శంకర నాయక్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ జూనియర్ కృష్ణంరాజు ,రాము ,రమేష్, సాయి ,కొడంగల్ మండల వైస్ ప్రెసిడెంట్ సంతోష్, బీమ్ రెడ్డి ,చందు, గొల్ల మోహన్ ,సంతోష్ ,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు , కార్య కర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన పడిగల్ల రమా అశోక్



**వికారాబాద్ ఆగస్టు 9, (జనంసాక్షి):** రాఖీ పౌర్ణమి సంసదర్భంగా వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ దంపతులకు రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రమ పార్మసి యాజమాన్యం పడిగళ్ల రమ అశోక్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాఖీ పండగ అనేది భారతీయ సమాజంలో గొప్ప సాంప్రదాయమని అన్నా చెల్లెలకి ఒకరికి ఒకరు తోడుగా ఉండాలని కష్టసుఖాలలో తోడుగా నిలవాల ని నీవు నాకు రక్ష నేను నీకు రక్ష అనే భావనతో జరుపుకునే గొప్ప పండుగ అన్నారు వికారాబాద్ మండల ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి, ఆగష్టు 09(జనంసాక్షి):** యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కూకట్ పల్లిలో ఘనంగా జరిగాయి. శనివారం యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కలికోట శంకర్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్ శ్రీహరి నగర్ కాలనీలో మొక్కలు నాటారు .అనంతరం ఆయన మాటాడుతూకాంగ్రెస్ యువజన విభాగమైన యువజన కాంగ్రెస్ ఇటీవల ఎన్నికల్లో కీలకంగా పనిచేసింది. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు ఎంతో శ్రమిస్తున్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో యువజన కాంగ్రెస్ కీలకంగా పనిచేస్తోందని అన్నారు.కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరిఫ్, డివిజన్ అధ్యక్షుడు సుల్తాన్, జనరల్ సెక్రటరీ శ్రవణ్, అఫ్సర్, పవన్, చిన్నా, విక్రమ్, అంజి తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణపై సందేశం ఇచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



**కొడంగల్, ఆగస్టు 08(జనంసాక్షి):** కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తిరుపతి రెడ్డి జన్మదినం సందర్భంగా కొడంగల్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము అద్వర్యంలో కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరబ్ రమేష్,దస్తప్ప, అశోక్,రమేష్, వెంకటేష్, ప్రవీణ్ ,శ్రీశైలం,వెంకట్,రాములు,శివ, ప్రవీణ్,అంబేద్కర్ నియోజకవర్గ సం ఘం అద్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కోట్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మృతి

- మృతుని కుటుంబానికి సంతాపం తెలియజేసిన,ఏఎంసి చైర్మన్ అంజయ్య వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి



**పెద్దెముల్ ఆగస్టు 09(జనంసాక్షి):** అనారోగ్యంతో కోట్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇందూర్ బంధ్యప్ప మృతి చెందారని తెలిసి, శనివారం పెద్దెముల్ మండలం ఇందుర్ గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి,అలాగే మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు,అలాగే ఇందూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరేందర్ సెట్ 10000 రూపాయలు అందజేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, గుండె ధైర్యాన్ని ఇచ్చి,తన ప్రగాఢ సంతాపాన్ని తెలి యజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బంధ్యప్ప ఇందూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేసి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చేసిన ముందుండే వారిని గుర్తు చేశారు. బందప్ప మృతి విషయాన్ని తాండూర్ శాసనసభ్యులు బుయని మనోహర్ రెడ్డి,దృష్టికి తీసుకువెళ్లి వారి కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వపరంగా ఆదుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్ ఇంద్ర సేనారెడ్డిని కలిసిన కార్పొరేటర్



**హయత్ నగర్, ఆగస్టు 09 (జనంసాక్షి):** త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డిని వారి నివాసం లో మర్యాద పూర్వకం గా ఎమ్మెల్సీ అంజి రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిలు కలిశారు. ఈ కార్యక్రమం లో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని బిఆర్ఎస్ కార్యాలయంలో శనివారం రాఖీ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ కి మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు, రాఖీలను కట్టాన మహిళలు, మహిళామణులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రత్యేకగా నిలిచి ఈ రాఖీ పండుగ సందర్భంగా మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**బోడుప్పల్ (జనంసాక్షి):** రక్ష బంధన్ సందర్భంగా మేడిపల్లి మండలం లో అన్న చెల్లెలకు, తమ్ముల్లకు ఆడపడుచులు,చిన్నారులు రాఖీ కట్టారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని తెలియజేస్తూ జరుపుకునే పండుగ రాఖీ పండుగ



**మర్పల్లి ఆగస్ట్ 09 (జనంసాక్షి):** సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను మండల ప్రజలంతా శనివారం ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. ప్రతీ ఇంట్లో సోదరి మణులు తమ సోదరులకు రాఖీలు కట్టి అప్యాయతను చాటారు. యువతులు, మహిళల సందడితో ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కోటిగారి జగదీశ్వర్ నివాసంలో సోదరీమణులు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. పండుగ సందర్భంగా మండల్లోని బస్టాండ్, షాపింగ్ ఏరియాలు మహిళలతో కిటకిటలాడాయి.

## బోనాల పండుగకు ఇరవై వేల రూపాయల సాయం

- బిమాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ నుండి ఆర్థిక సహాయం



**అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 9 (జనంసాక్షి):** అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధి, ఒకటో వార్డు రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆదివారం జరిగే బోనాల పండుగ ఏర్పాట్లకు స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ ఇరవై వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.పండుగ నిర్వహణ కమిటీ సభ్యులకు స్వయంగా వచ్చి సాయం అందజేసిన ఆయన, బోనాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ కలసికట్టుగా పనిచేయాలని కోరారు.సమాజానికి ఎప్పుడూ అండగా ఉండే నాయకుడిగా నిలుస్తున్న శ్రీనివాస్ గౌడ్ చేసిన సేవలకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## మామిడికుంట ఆంజనేయ స్వామి సన్నిధిలో బారులు తీరిన భక్తులు

- భక్తులకు అన్నదానం
- ఒక్కోటి రూ.40 నుండి 50 వరకు టెంకాయలు విక్రయించి భక్తులకు టోకారా



**బొంరాస్ పేట,ఆగస్టు 9 (జనంసాక్షి):** దుద్యాల మండలం చిల్ముల్ మైలారం గ్రామ శివారులో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మామిడికుంట ఆంజనేయస్వామి దేవాలయానికి శ్రావణమాసం మూడవ శనివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.కోనేరులో స్నానం ఆచరించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు ఉపవాస దీక్షలో ఉన్న పలువురు భక్తులకు అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.కొడంగల్,దుద్యాల,బొంరాస్ పేట మండలాల్లోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో కోలాహలం నెలకొంది.భక్తుల రద్దీని అదునుగా చేసుకొని రూ.40 నుండి 50 వరకు టెంకాయలను విక్రయించారు.జాతర సందర్భంగా చిన్న పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు,మిఠాయి దుకాణాలు వెలిశాయి.